www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 27 నవంబర్ 2023
5
పశ్చిమ గోదావరి

నేడు, రేపు విజయవాడలో మహాధర్నా

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాసుదేవరావు

ప్రజాశక్తి - భీమవరం

కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడ జింఖాన్ గ్రౌండ్‌లో జరుగుతున్న మహా పడావ్ (ధర్నాను) జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు పిలుపునిచ్చారు. ఆదివారం బజారు హమాలీ వర్కర్స్ యూనియన్ విస్తృత సమావేశం పిన్నింటి శ్రీనివాస్ అధ్యక్షతన సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ ఈ సమావేశంలో భీమవరం హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు కె.బాబూరావు, పి.కనకరాజు, కరణం అప్పారావు, పి.రమేష్, ఎన్.అప్పారావు, పి.దుర్గారావు పాల్గొన్నారు.

ఏలూరు జిల్లాలో

'నేవీ యుద్ధ సామగ్రి డిపో'..!

సేకరించినే భూమి ఇదే

భూసేకరణ వివరాలకు సంబంధించి అధికారులకు ఆదేశాలు
ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు
గ్రామసభల తీర్మానాల్లేకుండా ముందుకు
ప్రజాభిప్రాయం తెలుసుకోకుండానే ప్రకటనలు
1166.55 ఎకరాల సేకరణకు నిర్ణయం
ఏజెన్సీలోని జీలుగుమిల్లి మండలంపై తీవ్ర ప్రభావం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఏజెన్సీ చట్టాలను పాలకులు తుంగలో తొక్కుతున్నారు. గ్రామసభలు నిర్వహించకుండా, తీర్మానాలు చేయకుండానే ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం పరిసర ప్రాంతాల్లో 'నేవీ యుద్ధ సామగ్రి డిపో' ఏర్పాటుకు చకచకా పావులు కదుపుతున్నారు. భూ సేకరణకు సంబంధించిన వివరాలపై అధికారులకు ఆదేశాలు సైతం జారీఅయ్యాయి. అధికారులు కూడా సర్వేలు సైతం పూర్తి చేసేశారు. ప్రజాప్రతినిధులు, బిజెపికి చెందిన నాయకులు దీనిపై ప్రకటనలు సైతం గుప్పిస్తున్నారు. ఏజన్సీ ప్రాంతం జీలుగుమిల్లి మండలంతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలపై తీవ్ర ప్రభావం చూపే పరిశ్రమ ఏర్పాటులో ప్రభుత్వాల తీరుపై జనాల నుంచి తీవ్ర ఆగ్రహ జ్వాలాలు వ్యక్తమవుతున్నాయి.

జీలుగుమిల్లి మండలం వంకావారిగూడెం పంచాయతీ పరిధిలో నేవీ యుద్ధసామాగ్రి డిపో(నేవీ ఎమ్యూనేషన్ స్టోరేజ్) ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా ముందుకు సాగుతున్నాయి. పరిశ్రమ ఏర్పాటుపై ప్రజాభిప్రాయం తెలుసుకోకుండానే ఏకపక్షంగా అధికారులు ముందుకు వెళ్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాలకు రక్షణ కవచంలా ఉన్న పీసా చట్టాన్ని పూర్తిగా తుంగలో తొక్కేందుకు సిద్ధమయ్యారు. ఏజన్సీ ప్రాంతాల్లో ఏదైనా చేయాలంటే గ్రామసభలు నిర్వహించి, తీర్మానాలు చేస్తే తప్ప ముందుకు సాగడానికి వీలుండదు. కానీ ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి కేంద్రంలోని మోడీసర్కార్ వ్యవహరిస్తున్న తీరు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. గడిచిన సెప్టెంబర్‌లోనే నేవీ యుద్ధసామగ్రి డిపో ఏర్పాటుకు సంబంధించిన భూసేకరణ వివరాలపై నేవీ ఆర్మమెంట్ డిపో విశాఖపట్నం చీఫ్ జనరల్ మేనేజర్ కోరుతున్నట్లు కలెక్టర్ ప్రసన్నవెంకటేష్‌కు, జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒకు, జీలుగుమిల్లి తహశీల్దార్‌కు ఆదేశాలు సైతం జారీచేశారు. అందులో నేవీ యుద్ధసామగ్రి డిపో, రోడ్డు కనెక్టివిటీ ఏర్పాటుకు మండలంలోని వంకావారిగూడెం పరిసర ప్రాంతాల్లో భూసేకరణ వివరాలకు సంబంధించిన వివరాలను పేర్కొన్నారు. మొత్తం 1166.55 ఎకరాలు అవసరమన్నట్లు తెలిపారు. ఇందులో రూ.27.19 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి, భూమికి భూమి కింద రూ.671.60 కోట్లు, మేజర్లయిన గిరిజన యువతకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలన్న అంశాలను ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కలెక్టర్‌కు జారీచేసిన ఉత్తర్వుల కాపీకి సంబంధించి ఇప్పటికీ అక్కడి ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొంది. ప్రజాభిప్రాయ సేకరణ జరగకుండా పరిశ్రమ ఏర్పాటుపై ఈతతంగమంతా చేయడం వెనుక కుట్ర దాగిఉందని స్పష్టమవుతోంది. గిరిజనులు ఒప్పుకున్నా లేకపోయినా దొంగ తీర్మానాలు సృష్టించి ముందుకు సాగుతారా అన్న సందేహాలు నెలకొన్నాయి. ఇప్పటికే పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి డ్రోన్ సర్వేతోపాటు, మిగిలిన సర్వేలు కూడా పూర్తిచేశారు. గ్రామసభలు జరిపి, ప్రజాభిప్రాయం తెలుసుకోకుండానే వైసిపి ప్రజాప్రతినిధులు, బిజెపి నాయకులు పరిశ్రమ ఏర్పాటుపై ప్రకటనలు సైతం చేస్తున్నారు. వ్యూహాత్మకంగానే ఇదంతా చేస్తున్నారన్న చర్చ నడుస్తోంది.



GOVERNMENT OF ANDHRA PRADESH
REVENUE DEPARTMENT
OFFICE OF THE COLLECTOR & DISTRICT MAGISTRATE, ELURU DISTRICT, ELURU

1) No Objection Certificate
2) Encumbrance free status certificate
3) Consent /NOC from concerned Grama Sabha/Panchayat/Autonomous district councils in scheduled area in accordance with Sec 41 of RFCTLARR Act 2013.
4) Details of Environment/Statutory Clearances, if any.

calculating total approximate cost of the following
1. Cost of Rs.27.19 crs of Govt land
2. R&R package of major sons and daughters of the Tribals.
3. Cost of Rs.671.60 crs of land for 'Land to Land' transfer.

Please treat this matter as "MOST URGENT"

Yours faithfully,
For Collector, Eluru District, Eluru.

ఆర్‌డిఒకు, తహశీల్దార్‌కు ఉన్నతాధికారులు జారీచేసిన ఆదేశాల కాపీ

రోడ్డున పడనున్న గిరిజనులు

జీలుగుమిల్లి మండలం వంకావారిగూడెం పంచాయతీ పరిధిలో మరకావారిగూడెం, దాట్లవారిగూడెం, వంకావారిగూడెం, కొత్తిమలివారిగూడెం, రమణక్కపేట మొత్తం ఐదుగ్రామాలున్నాయి. ఈగ్రామాల్లో దాదాపు 700 కుటుంబాలుండగా 650 ఎకరాల్లో గిరిజన కుటుంబాలే ఉన్నట్లు చెబుతున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత గ్రామం పోలవరం మండలంలోని వాడపల్లి గ్రామస్తులకు దాదాపు 70 ఇళ్లతో ఇక్కడ నిర్వాసిత కాలనీసైతం ఏర్పాటు చేశారు. గిరిజనులకు భూమికి భూమి సైతం వంకావారిగూడెం పంచాయతీ పరిధిలో ఇచ్చారు. ఇప్పుడు ఈప్రాంతంలో నేవీ యుద్ధసామగ్రి డిపో ఏర్పాటు చేస్తే గిరిజనులంతా ఎక్కడికిపోవాలి. ఇప్పటికే ఒకసారి వలస వచ్చిన వాడపల్లి నిర్వాసితులు మరోసారి ఎక్కడకు వెళ్లాలి. జీలుగుమిల్లి మండలంలో దాదాపు 17 నిర్వాసిత కాలనీలు ఏర్పాటు చేస్తున్నారు. పోలవరం నిర్వాసితులు వేలాది కుటుంబాలు ఇక్కడకు చేరుతున్నాయి. యుద్ధసామగ్రి పరిశ్రమ ఏర్పాటైతే జీలుగుమిల్లి మండలంపైనే తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. మండలంలో ఉన్న 12 పంచాయతీల పరిధిలోని 33 గ్రామాల ప్రజల పరిస్థితి ఏమిటన్న ప్రశ్న ఉదయిస్తోంది. అమాయక గిరిజనులను మోసం చేయడం తేలికన్న కారణంతో ఇక్కడ పరిశ్రమ ఏర్పాటుకు మోడీ ప్రభుత్వం పూనుకున్నట్లు ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా గిరిజనులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం పొంచి ఉంది. దీనిపై ఇప్పటికే సిపిఎం ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతున్నాయి.



కార్మికులతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ఎంపిడిఒ నాగేంద్ర కుమార్

వేతనాల్లేకుండా బతికేదెలా..!

నెలల తరబడి పెండింగ్‌లో కాంట్రాక్టు కార్మికుల జీతాలు
నీటి సరఫరా నిలిపివేసి నిరసన
పాలకోడేరులో పరిస్థితి
వేతనాలు చెల్లిస్తాం : ఎంపిడిఒ

ప్రజాశక్తి - పాలకోడేరు

వారంతా ఎన్నో ఏళ్ల నుంచి అక్కడే పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు. చేసేది చిన్న ఉద్యోగమైనా ఎప్పటికైనా తమను ప్రభుత్వం గుర్తించకపోతుందా అనే ఆశతో దానిమీదే ఆధారపడి కుటుంబమంతా జీవనం సాగిస్తుంది. అయితే పంచాయతీలో ఏర్పడిన విభేదాల కారణంగా కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు నిలుపుదల చేశారు. దీంతో కార్మికులకు కొన్ని నెలల నుంచి వేతనాలందక వారు పడుతున్న వెతలు వర్ణనాతీతం. ఈ నేపథ్యంలో కార్మికులు గ్రామానికి తాగునీటి సరఫరా నిలుపుదల చేసి ఆదివారం నిరసన తెలిపారు. మండల కేంద్రమైన పాలకోడేరులో జరిగిన ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. పంచాయతీలో ఏర్పడిన విభేదాల కారణంగా పాలన గాడి తప్పింది. పంచాయతీ సర్పంచికి వార్డు సభ్యులకు మధ్య సఖ్యత లేకపోవడంతో తరచూ విభేదాలు తలెత్తుతున్నాయి. అయితే ఇవి తారాస్థాయికి చేరాయి. గ్రామస్తులకు పూర్తిస్థాయిలో సురక్షితమైన నీరు అందించే పరిస్థితి లేదు. చివరకు ఈ నీటిని సరఫరా చేసే కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు కూడా చెల్లించడం లేదంటే విభేదాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. చాలీచాలని వేతనాలతో పని భారంతో సతమతమవుతున్న కాంట్రాక్ట్ కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పంచాయతీలో నిధులు పుష్కలంగా ఉన్నప్పటికీ తమకు నచ్చిన సిబ్బందికి క్రమం తప్పకుండా జీతాలు చెల్లిస్తూ మిగిలిన కార్మికుల పట్ల వివక్ష చూపుతున్నారనే బహిరంగవిమర్శలు వినిపిస్తున్నాయి. ఈ పంచాయతీలో ఫిట్టర్లుగా పనిచేస్తున్న పెనుమత్స రామకృష్ణంరాజు, గలివెల సురేష్, ఆళ్ల రమణకు, కునాధరాజు ఆంజనేయవర్మకు, ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న గలివెల రమేష్ దీర్ఘకాలంగా ఇక్కడే పనిచేస్తున్నారు. అయితే వీరిలో కొంతమందికి మూడు నెలలు, మరికొందరికి ఐదు నెలల నుంచి జీతాలు నిలుపుదల చేశారు. జీతాలు నిబంధనల ప్రకారం చెల్లించాలని కొంతమంది వార్డు సభ్యులు, ఉప సర్పంచి, అధికారులు చెబుతున్నప్పటికీ సర్పంచి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు. అధికారులకు ప్రజాప్రతినిధులకు తమ జీతాలు చెల్లించాలని కార్మికులు మొరపెట్టుకుంటున్నా ఫలితం లేకపోవడంతో ఆదివారం నిరసనకు దిగారు. పంచాయతీ నుంచి కుళాయిల ద్వారా సరఫరా చేసే తాగునీటిని నిలుపుదల చేశారు. తమ జీతాలు చెల్లిచే వరకూ నీటి సరఫరా చేసేది లేదని భీష్మించారు. దీంతో ఒక్కసారిగా గ్రామంలో అలజడి ఏర్పడింది. నీటి సరఫరా నిలిపివేయడంతో చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ నాగేంద్ర కుమార్, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి వెంకటరాజు, ఉప సర్పంచి దెందుకూరి వెంకటరాజు పంచాయతీ కార్యాలయంలో కాంట్రాక్ట్ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి వారిని సముదాయించారు. జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని కార్మికులకు హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు తాగునీటి సరఫరా పునరుద్ధరించారు.

జీవన విధానానికి రాజ్యాంగమే ప్రామాణికం

ప్రజాశక్తి - భీమవరం

ప్రతివ్యక్తి జీవన విధానానికి రాజ్యాంగం ప్రామాణికంగా నిలుస్తుందని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో ఆదివారం 74వ భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు కలెక్టర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని, ప్రతిపౌరుడూ బాధ్యతగా కృషి చేయాలన్నారు. భారతదేశంలో విభిన్న వర్గాలు, జాతులు, కులాలు, మతాలు ఉన్నప్పటికీ అందరూ ఒక్కటిగా ఉండేలా చేసే ఘనత రాజ్యాంగానిదేనన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి, అభ్యున్నతిని కాంక్షించి రాజ్యాంగాన్ని రచించి జాతికి అంకితం చేశారన్నారు. ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి, కెఆర్‌ఆర్‌సి డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం స్ఫూర్తి అందరికీ తెలియాలన్నారు. భీమవరం ఆర్‌డిఒ బి.శ్రీనివాసులురాజు మాట్లాడుతూ ఎన్నో రాజ్యాంగాలను అధ్యయనం చేసి మన రాజ్యాంగాన్ని రచించారన్నారు. అనంతరం భారత రాజ్యాంగ పీఠికను చదివారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కానాల సంగీత్ మాదూర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్

డిసెంబర్‌లో భీమవరంలో బాలోత్సవం

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - భీమవరం/భీమవరం రూరల్

భీమవరంలో డిసెంబర్ 30, 31 తేదీల్లో బాలోత్సవం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని బాలోత్సవ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఆదివారం కమిటీ సమావేశం నిర్వహించారు. బాలోత్సవం కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులుగా వసుధ ఫౌండేషన్ ఛైర్మన్ మంతెన వెంకట రామరాజు అధ్యక్షులుగా ఇందుకూరి ప్రసాదరాజు వ్యవహరిస్తారని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం బాలోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరించారు. వివిధ కమిటీలు నిర్వహించాల్సిన పనులపై ప్రధానంగా చర్చించారు. ఒక పండుగ వాతావరణంలా బాలలకు ఉల్లాసం, ఉత్సాహం కలిగించే విధంగా బాలోత్సవాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో బాలోత్సవం కమిటీ అధ్యక్షులు ఇందుకూరి ప్రసాదరాజు, అమరావతి బాలోత్సవ నిర్వాహకులు గుండు నారాయణరావు, డి.వి.రాజు, హేలాపురి బాలోత్సవ్ కన్వీనర్ జివిఎల్.నరసింహరావు, పి.సీతారామరాజు, డాక్టర్ ఎస్ఎస్ఎన్.రాజు, ఎం.రాజేంద్రబాబు, చింతపల్లి ప్రసాదరావు, మూల శ్రీనివాస్, రేపాక వెంకన్నబాబు, చైతన్యప్రసాద్, శిరీష్, కె.అశోక్, పి.శ్రీనివాసరాజు, సుబ్రహ్మణ్యంరాజు, భూలక్ష్మి, అనురాధ, కె.చంద్రరావు పి.రాజబాబు, చాన్‌బాషా, అల్లరి అరుణ్, శ్రీదేవి, ఎస్ఎఫ్ అవాసు, ధనుష్, షేక్ వలి, ఎన్.రంగా పాల్గొన్నారు.

మోడీ రాకను నిరసిస్తూ నల్ల రిబ్బన్లతో నిరసన

ప్రజాశక్తి - భీమవరం

రాష్ట్రాన్ని నమ్మించి మోసం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ భీమవరంలో వామపక్షాలు ఆదివారం నిరసన తెలిపాయి. ప్రధాని నరేంద్ర మోడీ తిరుపతి వస్తున్న నేపథ్యంలో రాష్ట్రానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిస్సిగ్గుగా రాష్ట్రంలో ఎలా అడుగుపెడుతున్నారని వామపక్షాలు ప్రశ్నించాయి. ఆదివారం స్థానిక ప్రకాశం చౌక్ సెంటర్‌లో వామపక్షాల ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు బి.బలరాం, కోనాల భీమారావు మాట్లాడారు. అధికారంలోకొస్తే ప్రత్యేక హోదా ఇస్తామని, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, పోలవరానికి నిధులు ఇస్తామని, ప్రత్యేక హోదా ఐదేళ్లు కాదు పదేళ్లు కొనసాగిస్తామని హామీ ఇచ్చిన బిజెపి నేడు అన్ని విషయాలను పక్కనపెట్టి మాయమాటలు చెబుతుందని విమర్శించారు. తెలుగు ప్రజలు పట్ల తెలుగు రాష్ట్రాల పట్ల మోడీకి ఏమాత్రమూ గౌరవం లేదని స్పష్టమైందన్నారు. పిడికెడు మట్టి చెంబుడు నీళ్ల ఇచ్చి సెంటిమెంటుతో తెలుగు ప్రజలను మోసం చేయాలని చూసిన మోడీని క్షమించరన్నారు. తెలుగు రాష్ట్రాలకే కాదు, దేశ ప్రజలకే తీరని అన్యాయం తలపెట్టిన మోడీని ఒక్కొక్క రాష్ట్రంలో ప్రజలు ఓడిస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో మోడీ ప్రభుత్వ పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు జెఎన్‌వి.గోపాలన్, బి.వాసుదేవరావు, సిపిఐ జిల్లా నాయకులు మల్లుల సీతారాం ప్రసాద్, చెల్లబోయిన రంగారావు, సిపిఎం నాయకులు ఎం.ఆంజనేయులు, వెంకటేశ్వరరావు, డేగల నాగు, కృష్ణ, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాకు నాయకులు దండు శ్రీనివాస్‌రాజు పాల్గొన్నారు.

భీమవరంలో..

తణుకు : ప్రత్యేకహోదా, విభజన హామీలు అమలు చేయని నరేంద్ర మోడీకి ఎపిలో అడుగు పెట్టే అర్హత లేదని సిపిఎం, సిపిఐ పట్టణ కార్యదర్శులు పివి.ప్రతాప్, బొద్దాని నాగరాజు అన్నారు. స్థానిక వెంకటేశ్వర సెంటర్‌లో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో మోడీ తిరుపతి రాకను నిరసిస్తూ గోబ్యాక్ గోబ్యాక్ అని నిరసన ధర్నా నిర్వహించారు. ఎపికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయని మోడీ గోబ్యాక్, విశాఖ ఉక్కు అమ్మేస్తున్న మోడీ గోబ్యాక్, రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాంట్ ఇవ్వని మోడీ గోబ్యాక్ అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్, నాగరాజు మాట్లాడుతూ ఎపికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేస్తామని నేటికీ ఏమి చేయకుండా మోసం చేశారని విమర్శించారు. గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయని మోడీకి ఎపిలో అడుగుపెట్టే అర్హత లేదన్నారు. మోడీకి వైసిపి, టిడిపి, జనసేన వెనుక నుంచి మద్దతు ఇవ్వడం అన్యాయమన్నారు. గత ఎన్నికల్లో వైసిపికి ఎక్కువ ఎంపీ సీట్లు ఇస్తే ఇచ్చిన హామీలు సాధిస్తామని చెప్పి నేడు మౌనంగా ఉండటం ఏంటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు అడ్డగర్ల అజయకుమారి, గార రంగారావు, కామన మునిస్వామి, బొద్దాని మురళీకృష్ణ, బి.కిషోర్, బి.అప్పారావు, ఎన్.రాధాకృష్ణ, సీతారామయ్య, గోవింద్ రాజు, కడలి వీరరాజు, గంగాధర్, పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

తణుకులో..

4 నుంచి నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

వచ్చే నెల నాలుగో తేదీ నుంచి 11వ తేదీ వరకు అగ్రిగోల్డ్ బాధితులు చేపట్టనున్న నియోజకవర్గస్థాయి నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తిరుపతిరావు పిలుపునిచ్చారు. ఆదివారం భీమవరం ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో అసోసియేషన్ జిల్లా సమావేశం జిల్లా గౌరవాధ్యక్షులు కోనాల భీమారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన మూడు నెలల్లో అగ్రి బాధితుల సమస్యలు పరిష్కరించి బకాయిలన్నీ చెల్లిస్తామని మాట ఇచ్చిన జగన్ మాట తప్పాడని విమర్శించారు. అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కోనాల భీమరావు మాట్లాడుతూ జగన్‌కు వాగ్దానం చేయడం తప్ప అమలులో చిత్తశుద్ధి లేదని ఎద్దేవా చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు ఎం.సీతారాంప్రసాద్, భీమవరం బ్రాంచ్ కార్యదర్శి కురిసేటి గోపాలకృష్ణ మాట్లాడారు. ఈ సమావేశంలో ఎన్.పల్లయ్య, పి.నరసింహచారి, ఏసురాజు, రమా శ్రీను, గోల్డ్ శ్రీను, కొండయ్య, నాగిరెడ్డి సంతోష్, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, ఐవివి, కోమటి సత్యనారాయణ, రాధాకృష్ణ, ఎవి.రాంబాబు, వరప్రసాద్, అప్పారావు పాల్గొన్నారు.

యనమదుర్రు డ్రెయిన్‌పై వంతెనల డిజైన్లు ఖరారు

రూ.36 కోట్లు విడుదల
త్వరలో టెండర్లు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

దీర్ఘకాలిక సమస్యగా ఉన్న తీర ప్రాంత గ్రామాల సమస్యకు రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చెక్ పెట్టారు. యనమదుర్రు డ్రెయిన్‌పై నిరుపయోగంగా ఉన్న వంతెనలకు అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి తాజాగా డిజైన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. ఇప్పటికే వీటి నిర్మాణానికి రూ.36 కోట్ల నిధులను ఆయన మంజూరు చేయించారు. వివరాలిలా ఉన్నాయి. 2004 నుండి 2009 వరకూ తొలిసారి ఎంఎల్‌ఎగా పనిచేసిన గ్రంధి శ్రీనివాస్ నాడు తీర ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దష్టిలో పెట్టుకుని డెల్టా ఆధునికీకరణలో భాగంగా అప్పటి సిఎం వైఎస్.రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో యనమదుర్రు డ్రెయిన్‌పై భీమవరం చేపల మార్కెట్, గొల్లవానితిప్ప, తోకతిప్ప ప్రాంతాల్లో మూడు వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టారు.అనంతరం ఎంఎల్‌ఎగా అధికారంలోకి వచ్చిన పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) రెండుసార్లు ఎంఎల్‌ఎగా పనిచేసినప్పటికీ ఈ వంతెనలకు సంబంధించి అప్రోచ్ రోడ్లను నిర్మించలేకపోయారు. ఈ నేపథ్యంలో 2019లో రెండోసారి ఎంఎల్‌ఎగా గెలుపొందిన గ్రంధి శ్రీనివాస్ ఈ వంతెనలకు అప్రోచ్ రోడ్లను నిర్మించడానికి చర్యలు చేపట్టారు. కాగా మొదట్లో రూ.15 కోట్ల 30 లక్షల నిధులు ఈ అప్రోచ్ రోడ్లకు మంజూరు కాగా, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ అప్పటి డిజైన్లను పరిశీలించి, శాశ్వత ప్రాతిపదికన ఈ రోడ్ల నిర్మాణం జరగాలనే తలంపుతో అప్పటి డిజైన్లను మార్పించి కొత్త డిజైన్లతో అప్రోచ్ రోడ్లను నిర్మించాలని భావించి సిఎం జగన్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. దీంతో ప్రభుత్వం మరోసారి డిజైన్లను తయారు చేసి, ఈ డిజైన్లతో అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి రూ.36 కోట్లు ఖర్చవుతుందని ప్రతిపాదించగా, వెంటనే గ్రంధి శ్రీనివాస్ ఈ నిధులను మంజూరు చేయించారు. త్వరలోనే ఈ పనులకు ప్రభుత్వం టెండర్లు పిలవనుంది. తీరప్రాంత గ్రామాలను కలుపుతూ ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా ఈ వంతెనలకు అప్రోచ్ రోడ్లను నిర్మించేందుకు కృషి చేసిన గ్రంధి శ్రీనివాస్‌కు తీర ప్రాంత గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ఘనంగా ఎన్‌సిసి ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి - భీమవరం

డిఎన్‌ఆర్ కళాశాల క్రీడా మైదానంలో భీమవరం సెక్టార్ ఎన్‌సిసి విద్యాసంస్థల ఆధ్వర్యంలో 75వ ఎన్‌సిసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు డిఎన్‌ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బిఎస్.శాంతకుమారి తెలిపారు. ఈ వేడుకలకు డిఎన్‌ఆర్ కళాశాల పాలకవర్గ అధ్యక్షులు గోకరాజు వెంకట నరసింహరాజు ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ పతాకన్ని ఆవిష్కరించి, ఎన్‌సిసి దినోత్సవ వేడుకల పెరేడ్‌ను సమీక్షించి, భీమవరం సెక్టార్ వివిధ విద్యాసంస్థల ఎన్‌సిసి కాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. డిఎన్‌ఆర్ కళాశాల పాలకవర్గ కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణరాజు, పాలకవర్గ ఉపాధ్యక్షులు జి.పాండురంగరాజు, పాలకవర్గ సంయుక్త కార్యదర్శి కె.రామకృష్ణంరాజు, డిఎన్‌ఆర్ కళాశాల పాలకవర్గ సభ్యులు పి.రామకృష్ణంరాజు, కళాశాల ప్రిన్సిపల్ శాంతకుమారి మాట్లాడారు. జాతీయ, రాష్ట్రస్థాయిలో ఉత్తమ పదర్శన కనబరచిన కాడెట్లకు మెడల్స్, ప్రసంశాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో డిఎన్‌ఆర్ కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ ఎ.వీరయ్య, పాలకవర్గ సహాయ కార్యదర్శి కె.శివరామరాజు, దేవి పద్మ, భవన్స్ అకాడమిక్ కో-ఆర్డినేటర్ టి.దేవిపద్మ, ఎన్‌సిసి ఆఫీసర్ ఎం.శేఖర్‌కుమార్ పాల్గొన్నారు.

ఎన్‌సిసి విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

పేరుపాలెం బీచ్‌లో పర్యాటకుల సందడి

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని పేరుపాలెం బీచ్ పర్యాటకులతో సందడి నెలకొంది. కార్తీక మాసం రెండో ఆదివారం కావడంతో పర్యాటకులు, ప్రకృతి ప్రేమికులు, కుటుంబసభ్యులు బంధుమిత్రులతో అధికసంఖ్యలో బీచ్‌కు ఉదయమే తరలివచ్చారు. పలువురు సముద్ర కెరటాల్లో స్నానాలు చేశారు. చిన్నారులు ఒడ్డుకు కొట్టుకొస్తున్న కెరటాలతో ఇసుక తెన్నెలపై ఆటలాడుకున్నారు. ఒడ్డున ఉన్న ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సరివి కొబ్బరితోటల్లో సహపంక్తి భోజనాలు చేసి సేద తీరారు. బీచ్‌లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు విధులు నిర్వహించారు.



సముద్ర కెరటాల్లో స్నానాలు చేస్తున్న పర్యాటకులు

ఐక్యతాభివాదం తెలయజేస్తున్న గవర సామాజిక వర్గం

విద్యతోనే అభివృద్ధి

ప్రజాశక్తి - వీరవాసరం

విద్యతోనే అభివృద్ధి సాధ్యమన్న విషయాన్ని ప్రతిఒక్కరు గమనించాలని గవర సామాజికవర్గ పెద్దలు, నాయకులు అన్నారు. గవర సామజకవర్గ కార్తీక వనసమరాధన జిల్లాస్థాయి ప్రథమ కార్యక్రమాన్ని రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన అతిరథ మహారధుల సమక్షంలో ఆదివారం తులసి కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా గవర సేవా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మళ్ల తులసీరామ్(రాంబాబు) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం వారి సామాజిక స్థితిగతులు, రాజకీయ ప్రాధాన్యత, పరచయ వేదికగా సాగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు తులసీరామ్ మాట్లాడారు. తొలుత తోలేరు నుంచి వీరవాసరం వరకు అధికసంఖ్యలో పండ్లు, ఫలహారాలతో ఊరేగింపుగా వచ్చి తులసీ కన్వెన్షన్ వద్ద ఏర్పాటు చేసిన దేవుళ్ల విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభకు ముందు నిర్వహించిన సాంస్కృతిక నృత్యం అలరించింది. ఈ కార్యక్రమంలో మళ్ల శ్రీరామూర్తి, భీశెట్టి కోటేశ్వరావు, కొణితివాడ సర్పంచి లక్ష్మి, మళ్ల రమణ, డాక్టర్ సతీష్, మాజీ ఎంఎల్ఎ మళ్ల విజయప్రసాద్, కె.రత్నకుమారి, ఆర్ఆర్.మూర్తి, మళ్ల సురేంద్ర, బి.కాంతారావు, జెవిసి ఛైర్మన్ కె.వెంకటరమణ పాల్గొన్నారు.

ఆశాలకు గ్రూప్ బీమా కల్పించాలి

ప్రజాశక్తి - ఆచంట (పెనుమంట్ర)

ఆశావర్కర్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించి, కరోనా సమయంలో మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని సిఐటియు జిల్లా నాయకులు సూర్యుడు వెంకటేశ్వరరావు అన్నారు. పెనుమంట్ర సిఐటియు కార్యాలయంలో కూసంపూడి సుబ్బరాజు అధ్యక్షతన ఆశావర్కర్ల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆశావర్కర్లు గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాలుగు కార్మిక కోడ్ రద్దు చేయాలని కోరారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర చట్టాన్ని చేయాలని కోరారు. రైతు, కార్మిక సంఘం సంయుక్త పిలుపు మేరకు విజయవాడలో ఈ 27, 28 తేదీల్లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

యాత్రికులకు ప్రసాదం వితరణ

ప్రజాశక్తి - పాలకొల్లు

పంచారామ క్షేత్రం పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన యాత్రికులకు పాలకొల్లు యునైటెడ్ కాపు వనిత క్లబ్ సభ్యులు ఆదివారం ప్రసాదం పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షురాలు మంగిన అరుణ మాట్లాడుతూ తాము నిర్వహించే విద్య, వైద్య, ఆరోగ్య, సంఘసేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మక కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. సెక్రటరీ యామన విజయలక్ష్మి మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో పాలకొల్లు కాపు వనిత క్లబ్‌కు సభ్యుల సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గవర్నర్ డాక్టర్ ముచర్ల సంజయ పాల్గొన్నారు

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - పోడూరు

ఉద్యోగ, కార్మిక, ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్ డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో పోడూరు మండల కేంద్రంలో కార్మికులకు శనివారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలు అమలు చేయకుండా ద్రోహం చేసిందని విమర్శించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 27, 28న విజయవాడలో జరిగే ధర్నాలో ఉద్యోగ కార్మికులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొంతు శ్రీను, బి.వెంకట్రావు పాల్గొన్నారు.

ఎబిఎస్‌వికె ఆధ్వర్యంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పట్టణంలోని మెంటేవారితోటలోని సుందరయ్య భవనంలో ఆదివారం పక్షవాతం, పిట్స్ బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు వైద్య శిబిరం నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు భగత్‌సింగ్ వైద్య సహాయ కేంద్రంలో విజయవాడకు చెందిన డాక్టర్ గోపాళం శివన్నారాయణ మెడికల్ క్యాంపులో మన హాస్పిటల్స్ వైద్యులు డి.సందీప్‌వర్మ పాల్గొని వైద్య సేవలందించారు. తక్కువ ధరలకే అవసరమైన ఔషధాలను, ఇన్సులిన్ నెలలవారీగా అందించారు. రోగులకు బిపి, షుగర్ పరీక్షలు చేశారు. వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహకారంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో పలువురు రోగులకు వసుధ ఫౌండేషన్ ఉచితంగా మందులను అందించింది. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాద్‌రాజు, ఎబిఎస్‌వికె ట్రస్టీ బి.వాసుదేవరావు, ఎం.శ్రీనివాస్, అజయ్‌కుమార్, పి.సీతారామరాజు, సాహితీ స్రవంతి కన్వీనర్ చైతన్య ప్రసాద్, త్రిమూర్తులు, మెడికల్ రిప్రజెంటివ్స్ యూనియన్ నాయకులు సూర్యచంద్రరాజు, గణేష్, కృష్ణ, ఎం.వైకుంతరావు, జి.రఫాయిల్ పాల్గొన్నారు.

పోడూరు మండలం జిన్నూరులో...

జిన్నూరులో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి - పోడూరు

మండలంలోని జిన్నూరులో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి రత్నంరాజు, కుక్కల సత్యనారాయణ, ఏకలక శ్రీను పాల్గొన్నారు.

ఉండి : వైసిపి విముక్త ఆంధ్రాయే తమ లక్ష్యమని ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు అన్నారు. మండలంలోని ఉనుదుర్రు గ్రామ శివారు సాగుపాడులో ఆదివారం నిర్వహించిన ఇంటింటికి మన రాంబాబు, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాల్లో మంతెన రామరాజు పాల్గొని మాట్లాడారు. వైసిపి అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు, నాయకులు జుత్తిగ శ్రీనివాస్, బండారు వీరరాఘవులు, కాగిత బుజ్జి, కరిమెరక శ్రీనివాస్, మాంద్రు ఆనంద్, మాంద్రు సందీప్, కాలా గణేష్, జమ్ము గణేష్, జన సైనికుడు బండారు సాయి పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

పేకాట స్థావరంపై దాడి

ప్రజాశక్తి - ఉండి

మండలంలోని కలిగొట్ల గ్రామంలోని పేకాట స్థావరంపై ఉండి పోలీసులు దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.2,100 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఉండి ఎఎస్ఐ ఆకురాతి సూర్యనారాయణ తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

భీమవరంలో రేలంగి వర్ధంతి సభ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

నవ్వించడం అంటే నవ్వుకుంతా హాయి కాదని, నవ్వును పండించి తన హాస్యంతో ప్రేక్షక హృదయాల్లో నిలిచిపోయిన రేలంగి హాస్యానికే భాష్యం చెప్పారని చైతన్య భారతి నాటక పరిషత్ సభ్యులు బి.రాంబాబు అన్నారు. నరసయ్య అగ్రహారంలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో తొలి సినీ రంగ పద్మశ్రీ అవార్డు గ్రహీత రేలంగి వెంకట్రామయ్య వర్ధంతి, జాతీయ న్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. జాతీయ శోభనబాబు అభిమాన సంఘం నాయకులు భట్టిప్రోలు శ్రీనివాసరావు, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి మల్లుల సీతారాంప్రసాద్, ఎస్‌కె చాన్‌బాషా, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, బార్ అసోసియేషన్ సభ్యులు ఉండపల్లి రమేష్ నాయుడు మాట్లాడారు.

శృంగవృక్షంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - పాలకోడేరు

శృంగవృక్షంలో శ్రీ వాసవీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన ఎషిఎన్ వ్యాస్కులర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వ్యాస్కులర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఉభయ గోదావరి జిల్లాల నుంచి సుమారు 300 మంది వెరికోస్ వెయిన్స్‌తో బాధపడే వారు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సూర్యప్రకాశరావు, సోము రామకృష్ణ తెలిపారు. హాస్పిటల్ ఎండి, వాస్క్యులార్ సర్జన్ డాక్టర్ జివి.ప్రవీణ్‌కుమార్, డాక్టర్ సోమాచారి వైద్య సేవలందించారు. వీరిలో సుమారు వంద మందికి ఆపరేషన్లు అవసరమని, వీరికి ఆరోగ్యశ్రీ పథకంలో శస్త్రచికిత్సలు చేస్తామని వారు తెలిపారు. వివరాలకు అసిస్టెంట్ మేనేజర్ షేక్ అలీం 76739 42005 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఆసుపత్రికి చెందిన నవీన్ రాజారావు, వైద్య సేవలందించగా, ఆర్యవైశ్య సంఘ సభ్యులు గ్రంధి రాజా, యానాధిసెట్టి, గ్రంధి రాము, పూర్ణారావు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి పవన్ కృషి

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

విశాఖపట్నం హార్బర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో బోట్లను కోల్పోయిన బాధితులకు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అండగా నిలిచి ఒక్కోక్క బోటు యజమానికి రూ.50 వేలు చొప్పున ఇవ్వడం అభినందనీయమని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వాతాడి కనకరాజు, ఎంపిటిసి మాజీ సభ్యులు మైల వసంతరావు, మత్స్యకార వికాస విభాగ రాష్ట్ర సభ్యులు తిరుమాని సీతామహాలక్ష్మి అన్నారు. నరసాపురం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ మత్స్యకార వికాస విభాగం, అగ్నికుల క్షత్రియ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. మత్స్యకారుల అభివృద్ధికి, వారి సమస్యల పరిష్కారానికి పవన్‌కల్యాణ్, చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పూర్వ విద్యార్థులు

స్థానిక తేతలి సత్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1976-77 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు ప్రవా లక్ష్మీనరసింహమూర్తి, మునగాల వెంకట్రామయ్య, జె.మాలతిమాధవ్, పంచకర్ల చలపతిరావులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు మైనం సత్యనారాయణ, అప్పటి విద్యార్థులు సీనియర్ న్యాయవాది బండారు మనోహర్, హిందూస్తాన్ పెట్రోలియం సిఇఒ కె.శ్రీనివాస్, హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి మెంబర్ టి.వెంకటరమణ, వామపక్ష నాయకులు చింతకాయల బాబూరావు, మానస ప్రింటర్స్ వెంకన్న, బడేటి షామియానా నాగేశ్వరరావు, మెహెర్, సుబ్బారావు, కృష్ణ, సత్యనారాయణమూర్తి, పీటీ లక్ష్మణాచార్యులు, పరశురాం, రామతీర్థ, పాబోలు సత్యనారాయణ, ఆలపాటి కొండలరావు, భట్టు ధర్మారావు, మాదాసు లక్ష్మీరాణి, లలితా కృష్ణకుమారి పాల్గొన్నారు.

కోర్టు ఆదేశాలు బేఖాతరు

గొల్లలకోడేరు మాజీ ఉపసర్పంచి శ్రీనివాస్‌వర్మ ఆరోపణ

ప్రజాశక్తి - పాలకోడేరు


కోర్టు ఉత్తర్వులను చూపిస్తున్న మాజీ ఉప సర్పంచి శ్రీనివాస్ వర్మ

తనపై వచ్చిన అభియోగాలు అవాస్తవమని, న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను అధికారులు అమలు చేయలేదని గొల్లలకోడేరు మాజీ ఉప సర్పంచి, వార్డు సభ్యులు కలిదిండి శ్రీనివాస్ వర్మ ఆరోపించారు. గొల్లలకోడేరులో ఆయన స్వగృహం వద్ద ఆదివారం కోర్టు నుంచి వచ్చిన ఉత్తర్వులను విలేకర్లకు చూపించి మాట్లాడారు. గ్రామంలో 2020లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో చేపట్టిన రూ.60 లక్షల విలువైన పనులను పంచాయతీ ప్రత్యేక అధికారుల పాలన సమయంలో చేపట్టానన్నారు. ఈ అభివృద్ధి పనులకు తాను మెటీరియల్ సప్లయర్‌గా మాత్రమే ఉన్నానన్నారు. దీనిలో తాను అవినీతికి పాల్పడ్డానని, లేనిపోని అభియోగాలు మోపి కొంతమంది వార్డు సభ్యులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారని చెప్పారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరపకుండానే ఈ ఏడాది ఆగస్టులో తనను ఉపసర్పంచి పదవి నుంచి మూడు నెలల పాటు సస్పెన్షన్ విధించారన్నారు. ఈ నేపథ్యంలో తాను హైకోర్టును ఆశ్రయించానన్నారు. దీనిపై తాజాగా న్యాయస్థానం సానుకూలంగా స్పందించి ఈ నెల 4న తనకు అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఈ ఉత్తర్వులను అధికారులు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు ఆదేశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తాను చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి చేసిన బిల్లుల్లో ఆడిట్ అభ్యంతరాలు రాలేదని చెప్పారు. దీనిపై ఇన్‌ఛార్జి ఎంపిడిఒ కె.నాగేంద్రకుమార్‌ను వివరణ కోరగా కోర్టు నుంచి తనకు ఎటువంటి ఆదేశాలు అందలేదని చెప్పారు. ఈ అంశం జిల్లా కలెక్టర్ పరిధిలో ఉందని తనకు ఎటువంటి సమాచారం రాలేదని వెల్లడించారు.

యాత్రికులతో ముత్యాలమ్మ ఆలయం రద్దీ

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని ముత్యాలపల్లిలో ఉన్న బండి ముత్యాలమ్మ ఆలయం ఆదివారం యాత్రికలతో కళకళలాడింది. యాత్రికులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కానుకలు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి దెందుకూరి రామకృష్ణంరాజు పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణాల భజన కాలక్షేపం ప్రసాద వితరణ తదితర సేవ కార్యక్రమాలు నిర్వహించారు.

సిపిఎం సానుభూతిపరులు వీరభద్రరావు మృతి

ప్రజాశక్తి - పాలకొల్లు


వీరభద్రరావు (ఫైల్)

సిపిఎం సానుభూతిపరులు చల్లా వీరభద్రరావు (70) ఆదివారం మృతి చెం దారు. ఆ యనకు భార్య, కుమారుడు, కు మార్తె ఉన్నారు. ఆయన కొం తకాలంగా అ నారోగ్యంతో బా ధ పడుతూ ఆదివారం మృతి చెందారు. ఆ యన మృతికి పట్టణ కమిటీ సంతాపం తెలిపింది. వీరభద్రరావు గతంలో పార్టీ సభ్యులుగా ఉద్యమాల్లో పని చేశారు. పార్టీ సీనియర్ నాయకుడు వలవల శ్రీరామమూర్తి ఆయన మృతదేహంపై పూలమాల వేసి అరుణ నివాళులర్పించారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పలువురు సంతాపం తెలిపారు. సంతాప సభలో పట్టణ కార్యదర్శి జవ్వాది శ్రీనివాసరావు, దిగుపాటి రాజగోపాల్, టి.గంగరాజు, యర్రా కృష్ణారావు, డి.అజయ్, పి.సాంబశివరావు, ఎస్.పురుషోత్తం, యాకల రాము పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - మొగల్తూరు

టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ ముత్యాలపల్లిలో ఆ పార్టీ నాయకులు ప్రదర్శన చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలంలోని పొదలాడ నుంచి పాదయాత్ర పున:ప్రారంభం కానున్న యువగళం లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ గ్రామంలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామంలోని కొలపాటి వెంకమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగిడి రాంబాబు, బందన నరసింహస్వామి, కొల్లటి బాలకృష్ణ, పెంటయ్య, బందన నాగేశ్వరరావు, దొంగ శ్రీనివాస్, కొల్లాటి వెంకటరాధాకృష్ణ, మూలస్వామి, వాటాల శ్రీనివాస్, సాయిబాబు, అర్జునరావు, బొడ్డు తాతయ్య పాల్గొన్నారు.

భీమవరం రూరల్ : ఈ నెల 27వ తేదీ నుంచి యువనేత నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఎఎంసి మాజీ ఛైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు అన్నారు. రాజోలు నియోజకవర్గం పొదలాడ నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు.

పాలకొల్లు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్ యువగళం పాదయాత్రకు టిడిపి, జనసేన శ్రేణులు తరలిరావాలని పాలకొల్లు ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం యాత్ర సోమవారం నుంచి రాజోలు నియోజకవర్గం పొదలాడ నుంచి ప్రారంభం కానుందని, ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలిపేందుకు ఉదయం ఏడు గంటలకు చించినాడ ఆంజనేయస్వామి విగ్రహం వద్దకు రావాలని కోరారు.

పలుచోట్ల కార్తీక వన సమారాధనల సందడి

ప్రజాశక్తి - కాళ్ల


సత్కారం పొందుతున్న ప్రత్యూష, చైతన్య, రత్నాకరరావు

కాపుల్లో ఐక్యత, రాజకీయ చైతన్యం, సేవా భావం పెంపొందించేందుకు కార్తీక వన సమారాధన ఏర్పాటు చేయడం అభినందనీయమని భీమవరం ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. కాళ్ల హైస్కూల్లో కాళ్ల మండల శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం కాపు కార్తీక వన సమారాధన ఆదివారం నిర్వహించారు. కాళ్ల మండల కాపు సంఘం అధ్యక్షులు కట్రెడ్డి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. జిల్లా కాపు సంఘం అధ్యక్షులు చిన్నమిల్లి వెంకట రాయుడు, డిసిసిబి మాజీ ఛైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు (రత్నం), వానపల్లి బాబూరావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మొగళ్ల వెంకటరమణరావు, జెడ్‌పిటిసి సభ్యులు గుండా జయప్రకాష్ మాట్లాడారు. ఏలూరు డిప్యూటీ కలెక్టర్ గణేశ్న భాను శ్రీలక్ష్మి అన్నపూర్ణ ప్రత్యూష, డాక్టర్ బండారు చైతన్య, డాక్టర్ వై.రత్నాకరరావు, తోట నాగబాబు, వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన కాపు ఆణిముత్యాలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాళ్ల మండల కాపు సంఘం అధ్యక్షులు పుప్పాల బుజ్జి, అరేటి వెంకటరత్నప్రసాద్, కోరా రామ్మూర్తి, చిన్నాపరపు రాంబాబు, ఏరుబండి రామాంజనేయులు, ఆరేటి దిలీప్ కుమార్, జివి.నాగేశ్వరరావు, గంటా బాలు పాల్గొన్నారు.

ఆచంట : మండలంలోని వల్లూరులో గౌడ శెట్టిబలిజ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గౌడ శెట్టిబలిజ సంఘం ప్రెసిడెంట్ గుబ్బల పాపారావు కార్యవర్గ కమిటీ, సంఘ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్ విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వల్లూరు సంఘం అధ్యక్షులు మామిడిశెట్టి నాగరాజు, బెజవాడ రామారావు, గాజులపాటి నాని, పంది మసేనురావు పాల్గొన్నారు.

మొగల్తూరు : సంఘస్తులందరూ ఐకమత్యంగా ఉండాలని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ సూచించారు. రాజుగారితోటలో మొగల్తూరు మండలంలోని గౌడ, శెట్టిబలిజ ఆధ్వర్యంలో 29వ కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకుని సంఘానికి, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్‌రావు, కవురు శ్రీనివాస్, గుడాల గోపీ, వేంద్ర వెంకటస్వామి, పాక సత్యనారాయణ, మామిడిశెట్టి ప్రసాద్, కాండ్రేకుల నరసింహరావు, బొక్క రాధాకృష్ణలు సంఘస్తులు ఉద్దేశించి మాట్లాడారు. రంగస్థలం అందరిని ఏకం చేసి వన భోజనాల కార్యక్రమాలు నిర్వహించిన గుబ్బల నాగరాజు, మామిడిశెట్టి సత్యనారాయణ, గుబ్బల నారాయణమూర్తి, కుక్కల కృష్ణమోహన్, పాల రాంబాబు, కాసాని కృష్ణ, బుడిగి బాలరాజు, వేముల సర్వేశ్వరరావు, రాజుగారి తోట సంఘస్తులను అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంగీత విభావరి సంఘస్తులను ఆకట్టుకుంది.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

కాళ్ల : మాట్లాడుతున్న తహశీల్దార్ టిఎ.కృష్ణారావు

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

అన్ని చట్టాలకు మూలాధారం భారత రాజ్యాంగమేనని, చట్టాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలని నరసాపురం ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వరకట్న వ్యతిరేక దినోత్సవం, న్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక సబ్ జైలు ఆవరణలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా న్యాయమూర్తి నిందితులతో రాజ్యాంగ ప్రవేశికను చదివించారు. అనంతరం నిందితులకు అందుతున్న భోజనాన్ని పరీక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తితో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సంస్థ సభ్యులు చల్లా దానయ్యనాయుడు, ఉచిత న్యాయవాదులు నారిన శ్రీనివాసరావు, బళ్లా శ్రీహరి, నక్కా ఆనందబాబు, సబ్ జైలు ఉచిత న్యాయవాది కె.శిరీష పాల్గొన్నారు.

కాళ్ల : అంబేద్కర్ రచించిన రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరపైన ఉందని తహశీల్దార్ టిఎ.కృష్ణారావు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇందిరా ప్రియదర్శిని కాలనీ, ఎస్ టర్నింగ్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీ బహుజన సమాఖ్య వ్యవస్థాపకులు సోడదాసి గంగయ్య అధ్యక్షత వహించి మాట్లాడారు. కాళ్ల వైద్యాధికారి డాక్టర్ ఎం.గులాబ్‌రాజ్‌కుమార్, సిపిఎం మండల కార్యదర్శి గొర్ల రామకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎవి.భాస్కరరావు, మాజీ ఎంపిపి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు, ఉప సర్పంచి మైలా శ్రీనివాస్, కొండా రాజేష్‌కుమార్, తాళ్లూరి మాణిక్యాలరావు, రాజ్ కుమార్, మద్రి కృపాదానం, పిట్టా కృపావరం పాల్గొన్నారు.

యలమంచిలి : మండలంలోని కొంతేరు గ్రామంలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్‌పిఎఫ్ ఛైర్మన్, దళిత నాయకుడు ఉన్నమట్ల ప్రేమ్‌కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉన్నమట్ల శివాజీ, రావి నవీన్‌కుమార్, నేతల నవీన్, గూటం ప్రేమ్‌చంద్, పాలపర్తి వెంకటనర్సయ్య, ఉన్నమట్ల కిషోర్, పెదపాటి కల్యాణ్, ఉన్నమట్ల జగపతి, పాలపర్తి చిట్టిరాజు, ఉన్నమట్ల సునీల్, చుట్టుగుళ్ల ప్రభాష్, పాలపర్తి శ్రీను, నేతల కార్తీక్, తెన్నేటి చంటి, పెదపాటి ఆశిష్, విజయ్ పాల్గొన్నారు.

ఆచంట (పెనుమంట్ర) : భారత రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని సిద్ధాంతానికి చెందిన ఆంగ్ల ఉపాధ్యాయులు, ప్రముఖ లాయర్ కెపి.ప్రభాకరరావు అన్నారు. మార్టేరు వివేకానంద స్కూల్‌లో విద్యార్థులకు ఆదివారం రాజ్యాంగం పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు జి.లక్ష్మణ్‌రెడ్డి, వివేకానంద స్కూల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆకివీడు : విద్యార్థులు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతీతం, భావ ప్రకటన, స్వతంత్ర్య ధర్మం పాటించాలని చినకాపవరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్.ప్రేమ్‌కుమార్ సూచించారు. చినకాపురం పాఠశాలలో విద్యార్థులకు రాజ్యాంగ ప్రాధాన్యతను వివరిస్తూ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్‌వి.నారాయణ (విక్రమ్) మాట్లాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు బొబ్బిలి బంగారయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఎందరో మేధావులు తయారుచేసి ఆమోదించిన రోజు అని వివరించారు.

పోడూరు : మండలంలోని పోడూరులో ఆదివారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జనసేన గ్రామ అధ్యక్షులు బొక్క గణపతి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షులు రావి హరీష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోలేటి వేణు, దిలీప్‌కుమార్, కడలి మహేంద్ర, కర్ని ఆనంద్, కుడిపూడి నాగరాజు, శీలబోయిన నాని పాల్గొన్నారు.

నరసాపురం టౌన్ : మాట్లాడుతున్న కె.శ్రీనివాస్

తాడేపల్లిగూడెం : స్థానిక ఇంజినీరింగ్ కళాశాలలో 75వ ఎన్‌సిసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ పిఎస్.శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ ఆచార్య మహమ్మద్ ఇస్మాయిల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ జెండా, ఎన్‌సిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం కళాశాలలో ఎన్‌సిసి శిక్షణ పూర్తి చేసిన క్యాడెట్లకు సర్టిఫికెట్లు అందించారు. ఎన్‌సిసి క్యాడెట్ల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భిన్నత్వంలో ఏకత్వం మనదేశ గొప్పదనమని ఎపి నిట్ డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ జిబి.వీరేష్‌కుమార్ తెలిపారు. నిట్ ప్రాంగణంలోని పరిపాలనా భవనం వద్ద భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి వీరేష్‌కుమార్ మాట్లాడారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పులమాలవేసి నివాళులర్పించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ పాల్గొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్, యువనేత కొట్టు విశాల్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కర్రి భాస్కరరావు, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు తెన్నేటి జగ్జీవన్ పాల్గొన్నారు.

గణపవరం : రాజ్యాంగ పరిరక్షణకు నేటి యువత నడుం బిగించాలని కెవిపిఎస్ మండల కమిటీ కార్యదర్శి చిన్ననాగేశ్వరరావు అన్నారు. భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో పిప్పర, అర్ధవరం గ్రామాల్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలకు నత్తా సుబ్బారావు, అర్ధవరం సర్పంచి గాతల సుజాత అధ్యక్షత వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎరిచర్ల కుమార్, సతీష్, ఎ.రాజేంద్ర, ప్రసన్న, ఎం.భద్ర, శీలం రమేష్ పాల్గొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని అత్తిలి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ మమ్మీ శ్రీరామహనుమశర్మ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రాజ్యాంగ వేడుకల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు పి.రంగారావు, పిప్పర పంచాయతీ కార్యదర్శి జి.బాలకృష్ణ, ప్రముఖ లాయరు గుడ్ల వెంకటకృష్ణారావు పాల్గొన్నారు.

ఉండి : అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కెవిపిఎస్ మండల కార్యదర్శి మాదాసి గోపీ అన్నారు. మండలంలోని పాందువ్వలో 74వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పి.ప్రశాంత్, కాసులు, నరేష్, రాంబాబు, బాలాజీ, రామకృష్ణ, శ్రీను, దావీదు, నాగేశ్వరరావు, డాక్టర్ రాంబాబు, మహిధర్, ప్రసాద్ పాల్గొన్నారు.

మొగల్తూరు : భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పార్లమెంటులో ఆమోదించిన రోజును మాల మహానాడు మొగల్తూరు మండల శాఖ అధ్యక్షుడు ఇంకేటి కుమారస్వామి ఆధ్వర్యంలో ఆ సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. మొగల్తూరులోని గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.

ఆచంట : డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అంబేద్కర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, సర్పంచి సుంకర సీతారామ్ అన్నారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా ఆదివారం కొడమంచిలి పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు యల్లమెల్లి బేబీరాజేష్, సొసైటీ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ, రైతు సంఘం అధ్యక్షులు మన్నె సుబ్బారావు, దేవస్థానం ఛైర్మన్ బాలనాగు నరేష్, వార్డు మెంబర్లు పుచ్చకాయల నాగార్జున, బొక్కా రామకృష్ణ, బొంతా సుబ్బారావు, గున్నాబత్తుల వెంకటాచారి, ఎఎంసి డైరెక్టర్ జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, సాక సురేష్, బొంతు శ్రీను, మెడిది రెడ్డియ్య, ఇంజెటి సుగుణరాజు, కొండేటి రమేష్, నిమ్మితి వేణుబాబు, పితాని గణపతి, నక్కా శ్రీను, పొలిశెట్టి వనమారాజు పాల్గొన్నారు.

పాలకొల్లు : పాలకొల్లులోని జివిఎస్ విఆర్ఎం మున్సిపల్ పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంఇఒ ఆర్ఎన్‌విఎస్‌జి శర్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాయపూడి భవానీప్రసాద్, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ టి.జనార్దన్ పాల్గొన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలో ప్రసిద్ధి చెందిందని వైసిపి పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపీ చెప్పారు. పాలకొల్లు గాంధీబొమ్మ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. యడ్ల తాతాజీ, చందక సత్తిబాబు, జోగి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.